
# అత్తిపత్తి

ఎన్.సి. కళ్యాణ్ రాజు

ఇంగ్లీషు మీడియంలో చదువుకుంటే కలెక్టరు కావచ్చు. ముంబాయిలో బ్యాంకు ఆఫీసరు కావచ్చు. అమెరికా వెళ్ళి డాలర్లు సంపాదించవచ్చు. లేదా లోకల్‌గా మెడికల్ రిప్రజెంటేటివ్‌గానో, చిన్న గుమస్తాగానో సెటిలయిపోవచ్చు. తెలుగు మాధ్యమంలో చదువుకుంటే ఏముంది? మన రాష్ట్రం దాటి వెళితే, చిల్లిగవ్వకు కొరగాము... మన రాష్ట్రంలో కూడా దమ్మిడి విలువ చేయము.



తెలుగు వారు చాలామంది అలాగే ఆలోచిస్తారు. లేకపోతే చిత్రకాండ అడవుల్లోనూ, దుర్భేద్యమైన నల్లమల కీకారణ్యాల్లోనూ కూడా వెలసిన ఇంగ్లీషు మీడియం స్కూళ్ళను పెంచి పోషించే వారు ఎవరు?

నేను మాత్రం ఒకటో తరగతి నుంచి బి.ఏ. వరకు తెలుగు మీడియంలోనే చదువుకున్నాను. ఒక్క తెలుగు భాషలో మంచి మార్కులు, తక్కిన సబ్జెక్టుల్లో అత్తెసరు మార్కులతో డిగ్రీ సంపాదించాను.

నా డిగ్రీకి, మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌కి ఏ విలువా లేదని, నిరాశపడుతున్న సమయంలో... నాకు ఉద్యోగం వచ్చింది. ఉద్యోగంలో చేరిన మొదటిరోజే నాకు నాలుగు ప్రమోషన్లు వచ్చి, టాప్ పొజిషన్‌లోకి వెళ్ళిపోయాను. నమ్మబుద్ధికావటం లేదు కదూ? ఆ కథాక్రమం బెట్టిదనిన...

కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్లుగా... నేను మొదటిరోజు నాలుగు పెద్ద ట్రంకుపెట్టెలని తీసుకుని... టాక్సీలో మా ఆఫీసు దగ్గర బయలుదేరి ఫిలిం స్టూడియోకి ఉదయం ఆరు గంటలకు చేరుకున్నాను.

ఆ ట్రంకు పెట్టెల్లో ఒకదానిలో హీరోయిన్ కాస్ట్యూమ్స్... రెండవ దానిలో రకరకాల విగ్గులూ... మూడవ దానిలో పట్టుచీరలూ... కాశ్మీర్ శాలువాలు... ఉన్ని కోట్లూ.. నాలుగవ పెట్టెలో రకరకాల రంగులూ, బాటిల్స్ బ్రష్షులు వున్నాయి.

నేను జాగ్రత్తగా ఆ పెట్టెలను అసిస్టెంట్ ప్రొడక్షన్ మేనేజర్‌కి అందజేశాను.

''షూటింగ్ ఎన్ని గంటలకు సార్?'' నేను అమిత ఉత్సాహంగా అడిగాను.

''సరిగ్గా 10.30కి ముహూర్తం షాట్'' అన్నాడు అతను హడావిడిగా పెట్టెల్లో సామానుని బయటికి తీస్తూ...

''హీరో.. హీరోయిన్ ఎవరు సార్?''

''హీరో ఇంకా డిసైడ్ కాలేదు. హీరోయిన్ మాత్రం ముంబయి నుంచి వస్తున్నది. సహజంగానే ఆమెకు తెలుగు భాష రాదు. హీరోయిన్ తండ్రి వేషం తమిళ దిగ్గజం వేస్తాడు. తల్లి వేషం కన్నడ ఉగ్రనటి వేస్తున్నది'' అన్నాడు అతను.

నేను తెల్లబోయాను. ''ఇదేమిటి? ఇప్పుడు తీస్తున్నది తెలుగు సినిమా కాదా?'' అన్నాను.

''ఆ సందేహం ఎందుకు వచ్చింది? ఇది పదహారణాల తెలుగు సినిమా... కావాలంటే ఆ ఫైల్లో వున్న స్క్రిప్ట్ చదువు'' అన్నాడు.

నేను ఫైలు తీసి స్క్రిప్టు చదివాను.

సీన్ నెంబర్ వన్.. షాట్ నెంబర్ వన్... తమిళ దిగ్గజం హాల్లో పచార్లు చేస్తున్నాడు. ఉగ్రనటి కంటికీ, మింటికీ ఏకధారగా ఏడుస్తున్నది.

హీరోయిన్ ఎర్రటి కార్పెట్ పరచిన 48 మెట్లను ఏకబిగిన దిగి, తండ్రి ఎదురుగా నిలబడుతుంది.

''డాడీ, నేను కాలేజీకి వెళుతున్నాను'' అంటుంది.

తమిళ దిగ్గజం ఆవేశంగా, కెమెరా వైపు తిరుగుతాడు. ''పదిహేను లక్షల రూపాయల ఆస్తికి అధిపతిని నేను. నా కూతురివైన నీవు, ఆ రిక్షావాడి కొడుకుని ప్రేమించటం నేను సహించను'' అంటూ మొదలయిన తమిళ దిగ్గజం డైలాగులు పదహారు పేజీలు వున్నాయి. అతను ఊపిరి పీల్చుకోవటానికి ఇచ్చే విరామ సమయంలో, హీరోయిన్ 'డాడీ' అని 'నాన్నా' అని అంటుంది. ఒకవేళ హీరోయిన్ అలా అనటం మర్చిపోతే ఉగ్రనటి 'ఏమండీ!' అని అరవాలి.

నేను స్క్రిప్టును మళ్ళీ అతనికి ఇచ్చివేశాను.

''ఒక చిన్న సహాయం చేస్తావా?'' అడిగాడు ప్రొడక్షన్ అసిస్టెంటు. నేను ఏమిటన్నట్లు చూశాను.

''మరేంలేదు. నటులందరూ సరిగ్గా తొమ్మిది గంటలకి ఐదవ నెంబర్ స్టూడియోకి చేరుకుంటారు. పత్రికా విలేకరులు కూడా అదే సమయానికి వస్తారు. వారికి కావల్సిన ఏర్పాట్లు నేను చేయాలి. ఆమూల కరెంటు ఇస్త్రీపెట్టె వుంది. నువ్వు ఈ మూడు బట్టలు కాస్త ఇస్త్రీ చేసిపెట్టు'' అన్నాడు.

నాకు ఎర్రటి బనారస్ పట్టుచీర, నీలంరంగు ఉలెన్ కోటు, ఇంకా రంగురంగుల గుడ్డపీలికలూ అందించాడు.

''ఇవేమిటి?'' అన్నాను నేను ఆశ్చర్యపోతూ.

''హీరోయిన్ డ్రస్ అది'' అన్నాడు.

''ఇదేం డ్రస్? కాలేజీకి వెళ్ళే అమ్మాయి చక్కగా చీర కట్టుకుని, చేతిలో పుస్తకాలు, లంచ్ బాక్స్ పట్టుకుని వుంటే, సహజంగా వుంటుంది'' అన్నాను.

''సింగినాదం కాదూ! ఇదేమన్నా ఆర్టు సినిమానా? కోట్లు ఖర్చుపెట్టి తీస్తున్న కమర్షియల్ సినిమా. హీరోయిన్ కోసమని ప్రత్యేకంగా హెయిర్ స్టయిలిస్ట్ ప్యారిస్ నుంచి వచ్చాడు తెలుసా?'' అన్నాడు.

''రెండు జడలు వేసి, ఇన్ని పూలు పెట్టడానికి పారిస్ నుంచి మనిషి రావాలా?'' అన్నాను నేను.

''ఏ కాలం మనిషివి బాబూ నువ్వు? తర్వాత సీను కాలేజీలో తీస్తారు. హీరో, హీరోయిన్ 50 మంది జూనియర్ ఆర్టిస్టులతో పాట పాడి, డాన్స్ చేస్తారు. ఆ పాట ఇప్పటికే చాలా 'హిట్' అయింది. ముక్కు నారాయణ్, కీచూ పీటర్ పాడారు...'' అంటూ ఆ పాట పల్లవి పాడి వినిపించాడు అతను.

''లగ్గమెట్టమన్నాదిరోయి... దాని సిగ్గొయ్య!
సిగ్గొదిలి పెట్టానురోయి, వాడి జిమ్మడ!''

''ఇంతకీ రిక్షావాడైన హీరో కాలేజీకి ఎందుకు వస్తాడు?'' అన్నాను.

''నాకు మాత్రం ఏం తెలుసు? అరగంటలో బట్టలు ఇస్త్రీ చేసి, రడీ చేయి'' అని అతను హడావిడిగా వెళ్ళిపోయాడు.

ఇస్త్రీ పనుల్లో సరైన అనుభవం లేదు నాకు. ఉలెన్ కోటుకి ఇస్త్రీ చేస్తూ వుంటే బట్ట కాలి, అరచేయంత చిల్లుపడింది. నేను ఖంగారుపడి, పట్టుచీర ఇస్త్రీ చేయకుండానే జాగ్రత్తగా మడతపెట్టాను. ఇక హీరోయిన్ డ్రస్‌ని ఇస్త్రీ చేయాలంటే, ఆ డ్రెస్ నిండా లేసులూ, తాళ్ళూ, అద్దాలు మడతలూ, కుచ్చెళ్ళు... ఇస్త్రీ పెట్టె పెట్టడానికి అంగుళం కూడా జాగా లేదు.. నేను యధాశక్తి దాన్ని కూడా ఇస్త్రీ చేశాను.

అరగంట తర్వాత అడ్రస్ తీసుకుని స్టూడియో నంబర్ ఐదు చేరుకున్నాను. లక్షల రూపాయల వ్యయంతో పెద్ద భవంతి సెట్టింగ్ వేశారు అక్కడ... ఓ ప్రక్కగా తమిళ దిగ్గజం, ఉగ్రనటి కూర్చుని కబుర్లాడుకుంటున్నారు.. ఓప్రక్క డైరెక్టర్, తన చిన్ననాటి అనుభవాలు నెమరువేసుకుంటున్నాడు.


''ఇంతకీ డైలాగులు రాసిన రచయిత ఎక్కడ?'' ప్రొడ్యూసర్ చెమటలు గ్రక్కుతూ కనిపించినవారిని అడుగుతున్నాడు... రచయిత ఎక్కడా పత్తాలేడు.

''తమిళ దిగ్గజానికి డైలాగులు చదివి వినిపించాలి. తెలుగు ఇక్కడ ఎవరికి వచ్చును?'' ప్రొడ్యూసర్ మళ్ళీ అడిగాడు.

## మరచిపోలేని మేలు

ఒకాయన కడుపునొప్పితో ఆస్పత్రిలో చేరాడు. డాక్టర్ నూటపదారు పరీక్షలు నిర్వహించాడు. చివరకు కడుపు నొప్పి తగ్గింది.

డాక్టర్ బిల్లు ఇచ్చాడు. అది చూసి ఆయన జడుసుకొని కిటికీలోంచి దూకి



పారిపోయాడు.

చివరికి ఆయన కొడుకులొచ్చి డాక్టర్ గారికి నమస్కారం చేసి ''మీ మేలు ఈ జన్మలో మరిచిపోలేం''అని చెప్పి బిల్లు కట్టారు. డాక్టర్ సిగ్గుపడిపోతూ, ''నేను చేసింది చిన్నవైద్యమే కదా'' అన్నాడు.

''అది కాదు డాక్టర్ గారూ, మా నాన్నగారి కాళ్లు పని చేయక సంవత్సరమైంది. ఆయన్ని మీరు పరిగెత్తేలా చేయగలిగారు'' అన్నారు కుమారులు.



అక్కడ వున్న చాలామంది ఇంగ్లీషు మీడియంలో చదువుకున్నారు.

కొందరికి ఉర్దూ తప్ప మరేభాష రాదు. కొందరికి అసలు ఏ భాషా రాదు. వారు గర్వపడుతూ ఆ విషయం చెప్పారు.

''నాకు తెలుగు వచ్చు సార్'' అన్నాను నేను బిడియపడుతూ.

''రక్షించావు. నువ్వు వెంటనే తమిళ దిగ్గజానికి డైలాగులు చదివి వినిపించు. నేను ప్రమోషన్ ఇస్తున్నాను... నువ్వు ఇప్పటినుంచి అసిస్టెంట్ డైలాగ్ రైటర్‌వి'' అన్నాడు ఆయాసపడుతూ.

నేను స్క్రిప్టుతో తమిళ దిగ్గజాన్ని సమీపించాను. మొదటి డైలాగ్ చదివి వినిపించాను.

''పదిహేను లక్షల ఆస్తికి అధిపతిని నేను'' అన్నాను.

''పదిహేను లక్కల అత్తికి అత్తిపత్తిని నేను'' అన్నాడు తమిళ దిగ్గజం.

''అత్తిపత్తి కాదు. అధిపతి అనాలి'' అన్నాను నేను.

డైరెక్టర్ కలుగజేసుకున్నాడు. ''ఎవడివయ్యా నువ్వు? అది ఆయన స్టైల్. ఆయన అలానే అంటారు. ఆయన ప్రత్యేకంగా అలా డైలాగులు చెబితే, ప్రజలు చప్పట్లు కొడతారు. హీరోయిన్‌ని ఆయన 'కన్యా!' అని సంబోధిస్తాడు. ఇప్పటికి యాభయి సినిమాల్లో అలానే సంబోధించాడు. అది ఆయన మేనరిజం. డైలాగుల్లో 'కన్యా!' అని చేర్చండి'' అన్నాడు.

నేను అవాక్కయ్యాను.

''బొత్తిగా 15 లక్షలేనా ఆస్తి? ఇదేమన్నా ఆర్టు సినిమానా?'' తమిళ దిగ్గజం చిటపటలాడుతూ లేచి నిలబడ్డాడు.

''పోనీ, యాభయి లక్షలు పెడదామా?'' అన్నాను ఆశగా డైరెక్టర్‌తో.

''లక్ష''ని ఆయన 'లక్క'గా పలుకుతాడు. లిప్ మూవ్‌మెంట్ మ్యాచ్ చేయలేక డబ్బింగ్ ఆర్టిస్టు చస్తాడు. లక్ష తీసి కోటి పెట్టండి'' అన్నాడు డైరెక్టర్.

కొన్ని ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ చర్చించిన తర్వాత, తమిళ దిగ్గజం ఆస్తిని రెండువేల కోట్లకి పెంచేశాము.

''కన్యా! రెండువేల కోట్ల రూపాయల ఆస్తికి అత్తిపత్తిని నేను'' అన్నాడు.

తమిళ దిగ్గజం కోటు వేసుకుంటూ. గుండెల దగ్గర అరచేయంత చిల్లు ఆయన కంటబడనే పడింది.

''వ్వాట్! రెండువేల చింకికోట్లకి అత్తిపత్తినా నేను?'' అన్నాడు మహోద్రేకంగా.

ప్రొడ్యూసర్, డైరెక్టర్ అమాంతం తమిళ దిగ్గజం కాళ్ళమీద పడ్డారు.

''ఎక్కడో పొరపాటు జరిగింది. మరో కోటు తెప్పించటానికి వ్యవధి లేదు. స్టూడియో అద్దె గంట గంటకీ పెరుగుతున్నది. ఆ కోటు వేసుకోండి. ఎలాగూ కెమెరావైపు వీపు పెట్టి డైలాగులు చెబుతారు కాబట్టి కోటు చిల్లి కనిపించదు'' ఎంత ప్రాధేయపడినా, తమిళ దిగ్గజం మనసు కరగలేదు.

''షూటింగ్ కాన్సిల్'' అని అరిచాడు. వాతావరణంలో భయంకరమైన టెన్షన్.

నేను ముందుకు వచ్చాను. ''సార్! నా మాట వినండి సార్! ఈ సినిమాలో మీది ఒక విచిత్రమైన పాత్ర... మహా సంపన్నుడయినా, చిరిగిన దుస్తులు ధరించే ఒక విలక్షణమైన కారెక్టర్ అది. ఆ చింకి కోటు వెనుక ఒక ఫ్లాష్‌బ్యాక్ కథ కూడా వుంది. మీ పాత్ర, చిన్నతనంలో కాశ్మీర్‌లో ఒక నవయవ్వన సుందరాంగితో ప్రేమలో పడతారు. ఆమె స్వయంగా కుట్టి యిచ్చిన ఆ కోటుని ప్రాణప్రదంగా చూసుకునే పాత్ర అన్నమాట'' నేను ఊపిరి పీల్చుకోకుండా గడగడ మాట్లాడాను.

''కాశ్మీర్ ఇప్పుడు పాత కథ. స్విట్జర్లాండు లేదా కెనడా ప్లాన్ చేయండి'' అన్నాడు తమిళ దిగ్గజం కొంత శాంతపడి. కాసేపు రెస్టు తీసుకోవటానికి తనకు కేటాయించిన ఏ.సి. రూంకి వెళ్ళిపోయాడు.

ప్రొడ్యూసర్ నా రెండు చేతులూ పట్టుకున్నాడు. ''ఇంత టాలెంటు వుంది నీకు. నువ్వు ఈ క్షణంనుండి ఈ సినిమాకి అసిస్టెంటు డైరెక్టర్‌వి'' అన్నాడు సంతోషంగా.

మరుక్షణం ఉగ్రనటి రంగప్రవేశం చేసింది. ఎర్రని బనారస్ పట్టుచీర, ఆపై బంగారు జలతారు నేసిన కాశ్మీర్ శాలువా, డైమండ్ నెక్లెస్, రవ్వల గాజులూ, ముత్యాల వడ్డాణం...

అందరూ గుడ్లప్పగించి, ఆమెవైపే చూస్తున్నారు.

''సమ్‌థింగ్ ఈజ్ రాంగ్'' అన్నాడు డైరెక్టర్, ఆమెవైపు తేరిపార చూస్తూ.

''యస్! ఆమె వేసేది తల్లిపాత్ర. ఈ సీనులో కంటికీ మంటికీ ఏకధారగా ఏడుస్తూ నిలబడి ''ఏమండీ! ఏమండీ'' అని అరిచే సన్నివేశం. ఆమె డ్రస్సు, నగలూ, మేకప్పూ బాగానే వున్నాయి, కానీ ఆ రెండు జడల విగ్గు మ్యాచ్ కాలేదు'' అన్నాను.

''నాన్సెన్సు... నేను నటించిన 99 సినిమాల్లోనూ, నేను రెండు జడలతోనే, నా అభిమానులను సంతోషపెట్టాను. నేను రెండు జడల సీతలా కనిపించకపోతే, అభిమానులు సినిమా హాళ్ళల్లో విధ్వంసం సృష్టిస్తారు. ఇది ఖండితం'' అంది ఉగ్రనటి మహోగ్రంగా.

''తల్లి పాత్రకి రెండు జడలా! అచ్చమైన నూరు పైసల తెలుగు సినిమాలు తీసే డైరెక్టరుగా, నా పేరు ప్రతిష్ఠలకి భంగం వస్తుంది. నేను ఇలాంటి సినిమా డైరెక్టు చేయను'' డైరెక్టర్ విసవిసా నడుచుకుంటూ బయటకు వెళ్ళిపోయాడు. ప్రొడ్యూసర్ కుప్పకూలిపోయాడు. ''నానేటిజేతు? నానేటి జేతు?'' అంటూ తలపట్టుకున్నాడు.

''తల్లిపాత్ర రెండు జడలు వేసుకోరాదని రూలేమీ లేదు. ఆమె 'ఏమండీ' అని అరిచే సన్నివే

## వర్మ ఫ్యాక్టరీ

రాంగోపాల్ వర్మ తన ఆఫీస్‌నే కలల ఫ్యాక్టరీగా మార్చుకున్నాడు. ముంబైలోని ఆయన ఆఫీసులోకి అడుగు పెట్టిన వారెవరైనా నోరెళ్లబెట్టాల్సిందే. అంతా మాయగా అనిపిస్తుంది. అదో హారర్ సినిమా సెట్టింగ్‌లాగా, అబ్‌స్ట్రాక్ట్‌లాగా అనిపిస్తుంది. చిత్రవిచిత్రమైన నీడలు, ఇటుకలు విరిగిన గోడలు, ఇలా వింతవింతగా వుంటుంది. అక్కడ కూర్చుని వర్మ ప్రశాంతంగా పనిచేస్తూంటాడు. ఆఫీస్‌లోకి వచ్చేటప్పుడు విష్ చేస్తున్న సిబ్బందిని కూడా ఆయన పట్టించుకోడు. 'విష్ చేయడమంటే నాకు చెడ్డ చిరాకు. ఈ ఫార్మాలిటీస్ వల్ల మన ఆలోచనలన్నీ తెగిపోతాయి' అంటాడు. ఆయన ఆలోచనలన్నీ నెక్ట్స్ సినిమా 'వాస్తు శాస్త్ర' పైనే. ఇంతకీ ఆయన కట్టుకున్న 'మయసభ' కి వాస్తు చూసుకున్నాడో లేదో!

శాన్ని క్లోజప్ షాట్‌గా తీసి, ఆమె కళ్ళనీ, వణికే పెదిమలనీ మార్చిమార్చి చూపిద్దాం ప్రస్తుతానికి. తర్వాత తీరిగ్గా రెండు జడలకి సంబంధించిన కథని అల్లుదాం'' అన్నాను.

ఉగ్రనటి శాంతించింది. ప్రొడ్యూసర్ స్థిమితపడ్డాడు.

''నా సినిమాకి డైరెక్టర్‌వి నువ్వే అన్నాడు నా ముఖాన్ని ఎంగిలి ముద్దులతో ముంచెత్తి.

నేను ముఖాన్ని తుడుచుకునే లోపల, హీరోయిన్ మంది మార్బలంతో సెట్‌లోకి వచ్చింది. ముందర ఆమె తల్లి, తర్వాత ఇద్దరు చెలికత్తెలు, తర్వాత ప్యారిస్ హెయిర్ స్టయిలిస్ట్, తర్వాత జ్యూసులూ, బాదం పప్పులూ, వగైరా సరంజామాల ట్రాలీకార్. అమెరికా ప్రెసిడెంట్ జార్జిబుష్ లెవెల్లో ఆమె విచ్చేసింది. వెనుకనే పత్రికా విలేకరులూ, టి.వి. కెమెరామెన్, స్టిల్ ఫోటోగ్రాఫర్లూ, ప్రొడ్యూసర్ పరుగు పరుగున ఆమెకు ఎదురు వెళ్ళారు.

ముందర నన్ను డైరెక్టర్‌గా పరిచయం చేశాడు.

'నమస్తే' అంది ఆమె కోమల కంఠస్వరంతో.

ఉగ్రనటిని పరిచయం చేశాడు.

ఆమె ఉగ్రనటి వైపు తేరిపార చూసింది... పక్కనున్న తల్లితో గుర్తు తెలియని ఉత్తరాది భాషలో ఏదో చెప్పింది. తల్లి దురుసుగా ముందుకు వచ్చింది.

''ఏమయ్యా! డైరెక్టరూ! ఆమె వేసేది తల్లి వేషమా! చెల్లి వేషమా! తేల్చి చెప్పు!'' అంది.

''తల్లి వేషమే! అయితే రెండు జడలూ...'' నేను నీళ్ళు నమిలేశాను.

''ఆమె రెండు జడలేసుకున్నా, పది జడలేసుకున్నా ఫరవాలేదు గానీ తల్లి పాత్రకు పండు జుట్టుని పెట్టాలన్న విషయం నీకు తెలియదా? నువ్వు హిందీ సినిమాలు చూడవా?'' అంది ఆవేశంగా.

పత్రికా విలేకరులు పొల్లు పోకుండా మా మాటలని వింటున్నారు. ఉగ్రనటి అగ్నిపర్వతంలా రగిలిపోతూ, ముందుకు దూసుకువచ్చింది. పత్రికా విలేకరులనూ, టి.వి. కెమెరాలనూ చూసి తగ్గింది.

ముఖమంతా చిరునవ్వు పులుముకుంది. ''డైరెక్టర్ ఎలా చెబితే అలా నటించడం, ఇచ్చిన డ్రెస్ వేసుకోవడం నా విధి... డైరెక్టర్‌తో పేచీ పెట్టుకుని, ఏడిపించుకుతింటానన్న అప్రదిష్ట నాకు ఎన్నడూ లేదు... ఇప్పుడూ రాదు'' అంది.

రెండు జడల విగ్గుని తీసి, నేలకేసి కొట్టింది. నేను అసిస్టెంటుకి దాన్ని ఇచ్చాను.

''దీనిపై ముందర భాగంలో కొంచెం సిల్వర్ పెరాక్సయిడ్ పొడిని జల్లండి. ఎక్కువ స్ప్రెడ్ కాకుండా జాగ్రత్త తీసుకోండి'' అన్నాను.

ఆ తెలివితక్కువ అసిస్టెంటు పది నిముషాల తర్వాత ముగ్గుబుట్ట లాంటి విగ్గుని తీసుకుని వచ్చాడు. పళ్ళు పటపట కొరుకుతూ, ఉగ్రనటి ఆ విగ్గుని ధరించింది. నేను అసిస్టెంటు ద్వారా, ఉగ్రనటికి మేలి ముసుగుని అందించాను. ''సినిమాలో రెండు జడలు కనిపించవు.. ముగ్గు జుట్టు కనిపించదు. మీరు ఈ సినిమాలో మేలిముసుగు ధరించి

**హీరోయిన్ కళ్లు మిరుమిట్లు గొలిపే డ్రెస్ వేసుకుని, మేడమీంచి ఎర్ర కార్పెట్ పరచిన నలభై ఎనిమిది మెట్లపై తూనీగలా ఎగురుతూ పరిగెత్తి తమిళ దిగ్గజం ఎదురుగా నిలబడింది.**

నటిస్తారు'' అన్నాను.

అసలు సమస్యలు నాకు ముందరే వున్నాయి. హీరోయిన్ కోసమని ప్రత్యేకంగా... తయారుచేసిన కాస్ట్యూమ్ డ్రెస్ ఒక్క క్షణంలో రిజెక్ట్ అయింది. హీరోయిన్ చెలికత్తె నా దగ్గరకు వచ్చింది. ''మీరు పంపిన డ్రెస్ చాలా బాగుంది. దాన్ని నేను తీసుకుంటున్నాను. హీరోయిన్ కోసం స్పెషల్‌గా ఇటలీలో డిజైన్ చేసిన డ్రస్సులు తీసుకువచ్చాము. విషయం ఏమిటంటే హీరోయిన్‌కి తెలుగు సినిమాల్లో నటించడం ఇష్టంలేదు. ఆమె హిందీ సినిమా ఛాన్సులకోసం ఎదురుచూస్తున్నది. అనుభవం కోసం ఈ సినిమా చేయటానికి ఒప్పుకుంది. పైగా ఈ డ్రస్‌లో ఎక్స్‌పోజర్‌కి తావులేదు. ఇటలీ డ్రస్సులు, జఘన నాభీమండలాన్ని ప్రస్ఫుటంగా చూపించటానికి బాగుంటాయి'' అంది కన్నుగీటి నవ్వుతూ.

టైం సరిగ్గా పదిన్నర. స్టూడియోలో అన్ని ఫ్లడ్ లైట్లు వెలిగాయి. ట్రాలీపై కెమెరా సిద్ధమయింది. నటులందరూ వారివారి స్థానాల్లో సిద్ధంగా వున్నారు.

''సీన్ నెంబర్ వన్... షాట్ నెంబర్ వన్... ఏక్షన్'' అరిచాను నేను.

హీరోయిన్ కళ్లు మిరుమిట్లు గొలిపే డ్రెస్ వేసుకుని, మేడమీంచి ఎర్ర కార్పెట్ పరచిన నలభై ఎనిమిది మెట్లపై తూనీగలా ఎగురుతూ పరిగెత్తి తమిళ దిగ్గజం ఎదురుగా నిలబడింది.

''డాడీ! ఐయామ్ గోయింగ్ టు పిక్నిక్' అంది ఇంగ్లీష్‌లో డైలాగుని మార్చి. తమిళ దిగ్గజం కెమెరా వైపు వీపుపెట్టి, ''కన్యా! రెండువేల కోట్ల డాలర్ల ఆస్తికి అత్తిపత్తిని నేను'' అన్నాడు ఆస్తిని యాభయి రెట్లు విలువగల విదేశీ కరెన్సీలోకి మార్చేసుకుని.

''ఎన్నంగ్?'' అరిచింది ఉగ్రనటి ఏకంగా భాషనే మార్చేసి.

''కట్'' అరిచాను నేను.

స్టూడియో చప్పట్లతో మారుమ్రోగిపోయింది. దక్షిణాదిలో టాప్ హీరో ఫోనులో మాట్లాడి, కాల్ షీట్ ఇవ్వటానికి ఒప్పేసుకున్నాడు. తమిళ, హిందీ హక్కులకోసం కొంతమంది ప్రొడ్యూసర్లు ఫోనులో మాట్లాడారు. ఏరియా డిస్ట్రిబ్యూటర్లు పది నిముషాల్లో క్యూలు కట్టి నిలబడ్డారు. పత్రికా విలేకరులు అగ్రనటులను చుట్టుముట్టేశారు.

''తెలుగు చిత్రంలో, కొత్త డైరెక్టరు దగ్గర పనిచేయటం ఎలా వుంది?'' అడిగారు విలేకరులు.

''ఈ అనుభూతి మాటల్లో వర్ణించలేనిది. ఈ కొత్త డైరెక్టరూ, నేనూ, మంచి స్నేహితులం... అంతకుమించి మా ఇద్దరిమధ్యా ఏ ఎఫైరూ లేదు'' అంది వయ్యారాల బాలీవుడ్ భామ.

''శాంతి, కరుణ రసాలని పండించే పాత్ర చేయాలని చాలాకాలంగా అనుకుంటున్నాను. నా కోరిక ఈ చిత్రంతో తీరుతుంది'' అంది ఉగ్రనటి.

''వినూత్నమైన పోకడలతో విచిత్రంగా సాగే నా కేరెక్టర్ గురించి ఇప్పుడే చెప్పేస్తే సస్పెన్స్ ఏముంది?'' అన్నాడు గుంభనంగా, తమిళ దిగ్గజం.

ముంబై హీరోయిన్ ఇచ్చిన చిన్న హింటు, నా కెరీర్‌ని ఇండియా లెవెల్లో ఏ స్థానంలో నిలబెడుతుందో, ఎవరైనా ఊహించగలరా?

★

